జాతీయ తెలుగు దినపత్రిక
NIZAMABAD EDITION
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ | బుధవారం 17 జూన్ 2026 | సంపుటి : 16 | సంచిక : 134 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం అధిక జ్యేష్ఠ మాసం గ్రీష్మ ఋతువు ఉత్తరాయణం ప్రదోష వ్రతం సూర్యోదయం : 5.25, సూర్యాస్తమయం 6.28, చంద్రోదయం చంద్రాస్తమయం 3.20-3.38 బహుళ ద్వాదశి సా. 4.11 వరకు తదుపరి త్రయోదశి నక్షత్రం యోగం అతిగండ రా. 7.25 వరకు తదుపరి సుకర్మ భరణి రా. 1.51 వరకు తదుపరి కృత్తిక కరణం తైతుల సా.4.11 వరకు తదుపరి గరజి రా.3.06 వరకు తదుపరి వణజి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

# బిఆర్ఎస్,బీజేపీ తోడు దొంగలు

## : ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి



- జిలాల్లో యూరియా కొరత లేదు.. 28 వేల మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాలో అందుబాటులో ఉన్నాయి...
- లక్షా 39 వేల మంది రైతులకు 3.78 లక్షల యూరియా బస్తాల పంపిణీ జరిగింది.
- 207 రైతువేదికల నుండి యూరియా పంపిణీ
- కాంగ్రెస్ పాలనలో రైతులు సంతోషంగానే ఉన్నారు
- బీజేపీ, బిఆర్ఎస్ ఏనాడు రైతుల పక్షాన లేదు
- భారస, బిజెపి లక్ష్యం ఒక్కటే కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవడం
- ఎంపీ అరవింద్ నీట్ పేపర్ లీకేజీ పై మాట్లాడాలి
- అవినీతిపరులు అని చెప్పి ఇప్పుడు పార్టీలో ఎలా చేర్చుకుంటున్నారు
- బిఆర్ఎస్ నేత బాల్క సుమన్ వ్యాఖ్యలు సిగ్గుచేటు
- కేటీఆర్ పనికిరాడు అని కెసిఆర్ ఫామ్ హౌజ్ లో పడుకున్నారు
- ఎంపీ అరవింద్ ఏం ఆధారాలున్నాయని సీఎం,మంత్రుల పై అవినీతి ఆరోపణలు చేస్తున్నాడు

# గృహహీన పేదలకు సొంతింటి కల సాకారం దిశగా కీలక అడుగు




- ఇస్రోజీవాడి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం క్షేత్రస్థాయి పరిశీలన
- గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు ప్రాధాన్యం
- పారదర్శకంగా అర్హుల ఎంపికకు అధికారుల చర్యలు : ఏం పి ఓ త్రివేద్
- స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి గ్రామ పంచాయతీ సెక్రెటరీ గ్రామ పాలక వర్గం సభ్యులు

# ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- భూంపల్లి జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాల పంపిణీ
- ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు
- గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్
- తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంచుకుని పిల్లలను చేర్పించాలని పిలుపు





# పిల్లలూ జర భద్రం పక్కనే ట్రాన్స్ ఫార్మాం



బిబిపేట్ మండలంలోని మల్కాపూర్ గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రహరీ గోడ కూలిపోవడం వలన కొత్తగా ప్రహరీ గోడ కావాల్సిన అవసరం ఉన్నదని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మానస తెలపడం జరిగింది.వివరాల్లోకి వెళితే కొంతకాలం క్రితం కస్తూర్బా బాలికల విద్యాలయం మల్కాపూర్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించడం జరిగింది ఆ తర్వాత బిబిపేట్ మండలంలో కస్తూర్బా బాలికల విద్యాలయం శాశ్వత బిల్డింగ్ అయిన తర్వాత బిబిపేట్ కు కస్తూర్బా స్కూల్ ను మార్చడం జరిగింది. అప్పటి నుండి ఈ స్కూల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలగా ఐదవ తరగతి వరకు ఇక్కడ నిర్వహించడం జరుగుతుంది. కానీ స్కూల్ చుట్టూ ఉన్న ప్రహరీ గోడ అక్కడక్కడ కూలిపోయి మెయిన్ గేట్ పూర్తిగా కూలిపోవడం వలన పశువులు మరియు ఇతర జంతువులు, పాములు స్కూల్ లోకి రావడం జరుగుతుందని అలాగే మరుగుదొడ్లు, మూత్రశాలల పైన రేకులు, డోర్స్ పూర్తిగా చెడిపోయి ఉండడం వలన విద్యార్థులకు మరుగుదొడ్లు, మూత్రశాలలు కూడా లేకుండా పోయాయి.

# రాజకీయ లబ్ధి కోసమే విపక్షాల రాద్ధాంతం: నందిపేట్ మండల కాంగ్రెస్ నాయకుల ధ్వజం





**(నందిపేట్ ప్రజా జ్యోతి ):** యూరియా కొరత పేరుతో బీఆర్ఎస్, బీజేపీ నాయకులు చేస్తున్న ఆందోళనలు రైతుల ప్రయోజనాల కోసం కాకుండా రాజకీయ లబ్ధి కోసమేనని నందిపేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంద మహిపాల్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'యూరియా యాప్' ద్వారా ఎరువుల పంపిణీ పారదర్శకంగా జరుగుతోందని, ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను రైతులు నమ్మవద్దని కోరారు. మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జలయజ్ఞం కింద చేపట్టిన ఎత్తిపోతల పథకాలు, గుత్ప లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఉమ్మడి మండలాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని తెలిపారు. భూభారతి కార్యక్రమం ద్వారా సదాబైనామా భూములకు పట్టాలు అందించి రైతులకు అండగా నిలుస్తామని చెప్పారు. జిల్లాలో ప్రస్తుతం వ్యవసాయ అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, కృత్రిమ కొరతపై విపక్షాలు చేస్తున్న ప్రచారాన్ని రైతులు నమ్మవద్దని కాంగ్రెస్ నాయకులు సూచించారు. అనవసర వదంతులను విశ్వసించి ఆందోళన చెందవద్దని, ఎరువుల కొరతపై తప్పుడు ప్రచారాలతో రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ మీసాల సుదర్శన్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎర్రం లింగం, సీనియర్ నాయకుడు పిప్పర సాయారెడ్డి, సర్పంచులు మీసాల లక్ష్మీనారాయణ, చిన్నయ్య, ఆర్మూర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైండ్ల ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎడ్డిగారి నిఖిల్, పెంట ఇంద్రుడు, దమ్మాయి శ్రీను, కాంతం చిన్నయ్య, గాదె శ్రీను, మల్కా గంగారెడ్డి, నసీర్, మన్నె సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మాతాశిశు సంరక్షణకు అంకిత భావంతో కృషి చేయాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి






**నిజామాబాద్, ప్రజాజ్యోతి జూన్ 16 :** మాతా శిశు సంరక్షణే ధ్యేయంగా వైద్యులు, సిబ్బంది అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ప్రసవాల సందర్భంగా మాతాశిశు మరణాలు చోటుచేసుకోకుండా ముందస్తుగానే క్రమం తప్పకుండా వైద్య సేవలు అందిస్తూ, నిశిత పర్యవేక్షణ జరపాలని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి మాతా శిశు మరణాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. ఇటీవలి కాలంలో జిల్లాలో చోటుచేసుకున్న మాతాశిశు మరణాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ ఆసుపత్రిలో సంఘటన చోటుచేసుకుంది, మరణం సంభవించడానికి దారి తీసిన పరిస్థితులు ఏమిటీ, వైద్య సేవలలో ఏమైనా లోపం జరిగిందా అని ఆరా తీస్తూ, రికార్డులను పరిశీలించారు. మాతాశిశు మరణాలు జరగకుండా ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ సంఘటన జరిగినా లోతుగా పరిశీలన జరుపుతామని, నిర్లక్ష్యం కారణంగా మరణం సంభవించినట్టు వెల్లడి అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గర్భిణీలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరుపుతూ, అవసరమైన వైద్య చికిత్సలు అందించాలని సూచించారు. వారు పుట్టింటికి వెళ్ళిన పక్షంలో వారి హెల్త్ రికార్డును అక్కడి అధికారులకు పంపాలని, క్షేత్రస్థాయిలో ఆశాలు, అంగన్వాడీలు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. హైరిస్క్ ప్రెగ్నెన్సీ కేసుల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని, వారి ఇళ్ళను సందర్శించి ఆరోగ్య స్థితిని వాకబు చేయాలని అన్నారు. అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, నర్సింగ్ హోంలలో తప్పనిసరిగా తగిన పరిజ్ఞానం కలిగిన నిపుణులైన వైద్యులు, ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, వైద్య పరీక్షలు, చికిత్సలు అందించే విషయంలో ఎలాంటి లోపం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా రక్త హీనత, బీ.పీ పరీక్షలు క్రమం తప్పకుండా చేయాలని, అవసరమైన వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తూ, ఎంతో విలువైన నిండు ప్రాణాలు కాపాడాలని సూచించారు. కాన్పు సందర్భంగా అనుకోని పరిస్థితుల్లో తల్లి మరణిస్తే, బాధిత కుటుంబం చిన్నాభిన్నం అయ్యే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ,టి.వినయ్ డీ.సీ.హెచ్.ఎస్ శ్రీనివాస్ ప్రసాద్, కమిటీ సభ్యుడు బుస్స ఆంజనేయులు, స్వంచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, సంబంధిత వైద్యాధికారులు, వైద్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్,బీజేపీ తోడు దొంగలు : ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

జిలాల్లో యూరియా కొరత లేదు.. 28 వేల మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాలో అందుబాటులో ఉన్నాయి...

లక్షా 39 వేల మంది రైతులకు 3.78 లక్షల యూరియా బస్తాల పంపిణీ జరిగింది.

207 రైతువేదికల నుండి యూరియా పంపిణీ

కాంగ్రెస్ పాలనలో రైతులు సంతోషంగానే ఉన్నారు

బీజేపీ, బిఆర్ఎస్ ఏనాడు రైతుల పక్షాన లేదు

భారస, బిజెపి లక్ష్యం ఒక్కటే కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవడం

ఎంపీ అరవింద్ నీట్ పేపర్ లీకేజీ పై మాట్లాడాలి

అవినీతిపరులు అని చెప్పి ఇప్పుడు పార్టీలో ఎలా చేర్చుకుంటున్నారు

బిఆర్ఎస్ నేత బాల్క సుమన్ వ్యాఖ్యలు సిగ్గుచేటు

కేటీఆర్ పనికిరాడు అని కెసిఆర్ ఫామ్ హౌజ్ లో పడుకున్నారు

ఎంపీ అరవింద్ ఏం ఆధారాలున్నాయని సీఎం,మంత్రుల పై అవినీతి ఆరోపణలు చేస్తున్నాడు

కాంగ్రెస్ ప్రభుత్వం రైతును రాజు చేసింది





**నిజామాబాద్ రూరల్ ( ప్రజా జ్యోతి )జూన్ 16** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు సంతోషంగానే ఉన్నారని, జిల్లాలో యూరియా కొరత లేదని బీజేపీ , బిఆర్ఎస్ నాయకులు తోడుదొంగల్లగా వ్యవహరిస్తూ.. ప్రభుత్వాన్ని బదనం చేస్తున్నారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు..జిల్లాలో యూరియా కొరత లేదని.. సరిపడా నిల్వలు ఉన్నాయన్నారు. ఇప్పటి వరకు లక్షా 39 వేల మంది రైతులకు 3.78 లక్షల యూరియా బస్తాల పంపిణీ జరిగింది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 207 రైతు వేదికల నుండి ఎకరం, రెండెకరాలు , ఆపై ఎకరాల విస్తీర్ణం ఆధారంగా విడతల వారీగా యూరియా పంపిణీ జరుగుతుందని వివరించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా, అక్రమ రవాణా నివారించేందుకు తెచ్చిన యాప్ ద్వారా పంపిణీ జరుగుతుందని చెప్పారు. యాప్ ద్వారా తలెత్తే సమస్యలను సైతం పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

జిల్లాలో ఈ వానాకాలం 5.30 లక్షల ఎకరాల్లో పంట పండించనున్నారని అందులో 4.38 లక్షల ఎకరాల్లో వరి, 0.55 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, 0.34 లక్షల ఎకరాల్లో సోయా పంట పంపించనున్నట్లు అంచనాలు ఉన్నాయన్నారు. ఇందుకుగాను 80,857 మెట్రిక్ టన్నుల యూరియా అవసరము ఉండగా ఇప్పటి వరకు 38,766 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు చేరిందన్నారు. అందులో 18,596 మెట్రిక్ టన్నుల యూరియా ఇప్పటికే రైతులకు చేరిందన్నారు.

**బిఆర్ఎస్, బీజేపీ తోడుదొంగలు**

ఆంక్షల పేరుతో తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన కోటా యూరియా ఇవ్వకుండా తాత్సారం చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని నిలదీయాల్సింది పోయి అనవసరంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ విమర్శించడం సరికాదన్నారు. ఈ బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రెండు తోడుదొంగల్లగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. ఓ వైపు బిఆర్ఎస్ సొంత పార్టీ నుండి బయటకొచ్చిన కవిత బిఆర్ఎస్ అవినీతి బయటపెడుతుంటే.. మరోపక్క మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ నేత బాల్క సుమన్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం వారి వినాశనానికి అద్దం పడుతోందని అన్నారు. ధర్నాలకు రైతులు రావడం లేదు, సింగరేణిని తగలబెట్టండి, రైళ్ల పట్టాలు కోసేయండి, మిలిటెంట్ కార్యక్రమాలు చేపట్టాలని సుమన్ మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ఇంకోవైపు హరీశ్ రావు బీజేపీ తో టచ్ లో ఉంటున్నారని ఆరోపించారు.అటు బీజేపీ నాయకులు కేంద్రం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను కప్పిపుచ్చి రాష్ట్ర ప్రభుత్వం పై పడుతుందన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఎంపీ అరవింద్ రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల పై అవినీతి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. నీట్ పేపర్ లీకేజీ పై, నిజామాబాద్ స్మార్ట్ సిటీ, లక్కంపల్లి ఇండస్ట్రీ పై ఎంపీ అరవింద్ మాట్లాడాలని ధ్వజమెత్తారు. ఓట్లు తెలంగాణ ప్రజల నుండి తీసుకుంటూ.. గుజరాత్ పాట పాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ,బిఆర్ఎస్ తోడుదొంగలాటను ప్రజలు గమనిస్తున్నారని వారిని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు.

**కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల అభివృద్ధి**

కాంగ్రెస్ పాలనలో ఓ వైపు విద్యాభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాల అమలు, మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా అన్ని వర్గాలను కలుపుకొని అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నామని చెప్పారు. ప్రజలు ఈ బీజేపీ,బిఆర్ఎస్ మాయలో పడొద్దని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతులను రాజు చేసే దిశగా పాలన సాగిస్తోందని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని విధాలుగా అండగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని అభయమిచ్చారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర గీతా పారిశ్రామిక సహకార కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మాజీ ఐడీసీఎంఎస్ చైర్మన్ ముసుకు సాయరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్ రెడ్డి, పొలసాని శ్రీనివాస్, అగ్గు భోజన్న, హన్మండ్లు, బోర్గం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిలో తన పిల్లలను చేర్పించిన యువ సర్పంచ్ : మల్లెల సాయిచరణ్



**సిరికొండ ( ప్రజా జ్యోతి )జూన్ 16** సిరికొండ గ్రామ యువ సర్పంచ్ మల్లెల సాయిచరణ్ పలువురికి ఆదర్శంగా నిలిచారు ఆయన ఇద్దరు కుమారులను స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లోకార్పొరేట్ తరహాలో చిన్నపిల్లలకు ప్రీ ప్రైమరీ స్కూల్లో పెద్ద పిల్లలకు ఇంగ్లీష్ మీడియం లో విద్యా బోధన జరుగుతుందని అన్నారు ప్రభుత్వ బడుల్లో కార్పొరేట్ తరహాలో అన్ని మౌలిక సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య బోధన జరుగుతుందని చెప్పారు గ్రామ ప్రజలందరూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోని చేర్పించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు

# ముషీర్ నగర్ గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం



**సిరికొండ ( ప్రజా జ్యోతి )జూన్ 16** సిరికొండ మండలంలో ముషీర్ నగర్ గ్రామంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి చొరవతో ఉపాధి హామీ నిధులు మంజూరు కావడంతో సిసి రోడ్డు పనులు ప్రారంభం చేసుకోవడం జరిగిందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు ఎమ్మెల్యే మా గ్రామానికి మరిన్ని నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పీపావత్ లస్కర్ నాయక్, ఉప సర్పంచ్ ధోని మోహన్, గ్రామ యువకులు సురేష్, సుశాంత్, శంకర్, రాజేందర్, జగన్ గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# బోధన్ మారుతి మందిరంలో బీజేపీ నాయకులు ప్రత్యేక పూజలు...

**ప్రజా జ్యోతి. బోధన్ జూన్ 16.....**భారతీయ జనతా పార్టీ బోధన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో



దేశ ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశ చరిత్రలో అత్యధిక రోజులు పరిపాలించిన సందర్భంగా భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుతూ బోధన్ పట్టణంలోని పెద్ద హనుమాన్ మందిర్ లో వేద పండితులు ప్రవీణ్ మహారాజ్ వేద మంత్రోచ్చరణల నడుమ ప్రధాని మోదీ పేరు మీద ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ బోధన్ పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్ మాట్లాడుతూ మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ పై ఉన్న రికార్డ్ బ్రేక్ చేసి మూడో సారి భారత ప్రధాని గా ఎన్నికైన ఘనత మోడీ కే దక్కిందన్నారు. భారత దేశాన్ని అత్యధిక రోజులు పరిపాలించిన ప్రధాని గా సుపరిపాలన అందిస్తూ వ్యవసాయ రంగంలో, ఆర్థిక రంగంలో, రక్షణ రంగంలో, రవాణా రంగంలో అన్ని రంగాలలో ప్రగతి పథంలో ప్రపంచ దేశాలతో సరి సమానంగా పరిపాలిస్తూ అభివృద్ధి చేస్తున్న నరేంద్ర మోడీ భారత ప్రజలకి ఎన్నో సంక్షేమ పథకాలు విశ్వకర్మ యోజన, ముద్ర లోన్స్, ప్రధాని ఆవాస్ యోజన, పీఎం కిసాన్ యోజన బేటీ పాడవ్ భేటీ బచావో, వందేమాతరం రైల్స్, ప్రధాని సడక్ యోజన అనేక పథకాలతో సామాన్య ప్రజలు కూడా ఆర్థిక అభివృద్ధి చెందే విధంగా ప్రధాని మోది గారు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ భారతదేశ సమస్యలు 370 ఆర్టికల్, అయోధ్య రామ మందిరం, త్రిబుల్ తలాక్, నల్లధనం, ఉగ్రవాదం, భారత సరిహద్దు సమస్యలు పరిష్కరించి ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా నిరంతరం భారత దేశ అభివృద్ధి మరియు భారత ప్రజల సేవకుడి నిరంతరం ఎలాంటి కరప్షన్ లేకుండా పనిచేస్తున్న ఏకైక ప్రధాని నరేంద్ర మోడీ గారి లాంటి ప్రధాని భారతదేశానికి దొరకడం భారత దేశ ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొలిపాక బాలరాజు, మాజీ ఫ్లోర్ లీడర్ మాసిని వినోద్, హనుమాన్లుచారి, గుంత గంగాధర్, పేరుక వెంకటేష్, కార్యదర్శి స్వప్నిల్, శ్రీను, వినోద్, వినయ్, పడాల శ్రీను, కిరణ్ , పవన్ కళ్యాణ్, శ్రీకాంత్, రాజు, సన్నీ, కనీగంటి ఫణీంద్ర, రాము తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ




**బీర్కూర్, జూన్ 16 (ప్రజాజ్యోతి):** విద్యార్థుల్లో విద్యా ప్రగతికి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ, మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) వెంకన్న సూచించారు. మంగళవారం బీర్కూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకుని విద్యా రంగంలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పద్మ, ఉపసర్పంచ్ పరమేష్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు శివరాం, యమా రాములు, మేకల విఠల్‌తో పాటు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పాఠ్యపుస్తకాలు అందుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# నూతన జిల్లా విద్యాశాఖ అధికారికి టీసీఆర్పీఏ సన్మానం

**విద్యాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ**

**కామారెడ్డి జిల్లా శాఖ ప్రతినిధులు**



**కామారెడ్డి రూరల్ జూన్ 16 ప్రజా జ్యోతి** తెలంగాణ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అసోసియేషన్ (టీసీఆర్పీఏ) కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో బదిలీపై కామారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారిగా (డీఈఓ) నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీ ఎల్. మల్లికార్జున్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. జిల్లా విద్యాశాఖకు నాయకత్వం వహించనున్న ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్యా రంగ అభివృద్ధికి తమ సంఘం తరఫున సంపూర్ణ సహకారం అందిస్తామని టీసీఆర్పీఏ ప్రతినిధులు హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా టీసీఆర్పీఏ నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతం చేయడంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు విద్యా బోధనలో అవసరమైన మార్గదర్శకత్వం అందించడం, పాఠశాలల పనితీరును మెరుగుపరచడం, విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పెంపొందించడం వంటి అంశాల్లో సీఆర్పీలు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.

అలాగే విద్యాశాఖ చేపట్టే ప్రతి కార్యక్రమానికి టీసీఆర్పీఏ పూర్తి స్థాయిలో సహకరిస్తుందని, విద్యా ప్రమాణాల పెంపు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం జిల్లా విద్యాశాఖతో సమన్వయంతో పనిచేస్తామని స్పష్టం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తమ సంఘం ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా ప్రతి ఉపాధ్యాయుడు, ప్రతి సీఆర్పీ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నాయకులు పేర్కొన్నారు. నూతన జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్. మల్లికార్జున్ మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయడం, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచడం, విద్యార్థులకు మెరుగైన అభ్యాస వాతావరణాన్ని కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా సంస్కరణలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడానికి ఉపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల హాజరు పెంపు, అభ్యాస ఫలితాల మెరుగుదల, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి, ఉపాధ్యాయుల సామర్థ్యాల పెంపు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రభుత్వ విద్యపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందేలా అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా టీసీఆర్పీఏ రాష్ట్ర ప్రధాన సలహాదారు బింగి శ్రీధర్ కుమార్, జిల్లా బాధ్యులు చిరంజీవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మొహమ్మద్ పాషా, మహమూద్తో పాటు జిల్లా నాయకులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, అసోసియేషన్ సభ్యులు పాల్గొని నూతన డీఈఓకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా విద్యారంగాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షిస్తూ ఆయనకు విజయవంతమైన పదవీకాలాన్ని కోరారు. సన్మాన కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని విద్యా రంగంలో వినూత్న కార్యక్రమాలను చేపట్టాలని, ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలుగా బలోపేతం చేయాలని, విద్యా ప్రమాణాలను జాతీయ స్థాయికి తీసుకెళ్లే దిశగా జిల్లా విద్యాశాఖ ముందుకు సాగాలని ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమం అనంతరం నూతన డీఈఓతో సంఘ ప్రతినిధులు పలు విద్యా సంబంధిత అంశాలపై చర్చించి, భవిష్యత్తులో పరస్పర సహకారంతో విద్యాభివృద్ధికి కృషి చేయాలని నిర్ణయించారు.

# భిక్నూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**నేరాల నియంత్రణకు విజిబుల్ పోలీసింగ్, గస్తీ మరింత పెంచాలి**

**ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరిస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలి :**

**జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర,**



**కామారెడ్డి ప్రతినిధి జూన్ 16. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మంగళవారం భిక్నూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి స్టేషన్ పరిసరాలు, పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరును పరిశీలించారు. అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశమై రోల్ కాల్ ప్రాముఖ్యతను వివరించి, వారు నిర్వహిస్తున్న విధులు, బాధ్యతలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన ఆర్థిక నేరాలు, దొంగతనాలు, ఇతర కేసుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ కేసులను ప్రాధాన్యతగా తీసుకుని ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నేరాల నియంత్రణలో భాగంగా విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు పగలు, రాత్రి గస్తీని పెంచాలని సూచించారు. తరచూ వాహనాల తనిఖీలు, నాకాబందీలు నిర్వహిస్తూ అనుమానిత వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లు, కేడీలు, నేర చరిత్ర కలిగిన వ్యక్తుల కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

అలాగే సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, రోడ్డు భద్రత అంశాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని భిక్నూర్ ఎస్‌హెచ్‌వోకు సూచించారు. గ్రామాలు, కాలనీల్లో ప్రజలతో మమేకమవుతూ పోలీసులపై విశ్వాసం పెంపొందించేలా కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిబద్ధత, వృత్తి నైపుణ్యంతో పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదగా వ్యవహరిస్తూ వారి సమస్యలను ఓపికగా విని సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

# పిల్లలూ జర భద్రం పక్కనే ట్రాన్స్ ఫార్మాం

**ప్రహరీ గోడ కూలి ప్రమాదం అంచున బడి పిల్లలు**





**బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్** 16 బిబిపేట్ మండలంలోని మల్కాపూర్ గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రహరీ గోడ కూలిపోవడం వలన కొత్తగా ప్రహరీ గోడ కావాల్సిన అవసరం ఉన్నదని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మానస తెలపడం జరిగింది.వివరాల్లోకి వెళితే కొంతకాలం క్రితం కస్తూర్బా బాలికల విద్యాలయం మల్కాపూర్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించడం జరిగింది ఆ తర్వాత బిబిపేట్ మండలంలో కస్తూర్బా బాలికల విద్యాలయం శాశ్వత బిల్డింగ్ అయిన తర్వాత బిబిపేట్ కు కస్తూర్బా స్కూల్ ను మార్చడం జరిగింది. అప్పటి నుండి ఈ స్కూల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలగా ఐదవ తరగతి వరకు ఇక్కడ నిర్వహించడం జరుగుతుంది. కానీ స్కూల్ చుట్టూ ఉన్న ప్రహరీ గోడ అక్కడక్కడ కూలిపోయి మెయిన్ గేట్ పూర్తిగా కూలిపోవడం వలన పశువులు మరియు ఇతర జంతువులు, పాములు స్కూల్ లోకి రావడం జరుగుతుందని అలాగే మరుగుదొడ్లు, మూత్రశాలల పైన రేకులు, డోర్స్ పూర్తిగా చెడిపోయి ఉండడం వలన విద్యార్థులకు మరుగుదొడ్లు, మూత్రశాలలు కూడా లేకుండా పోయాయి. పాఠశాల గోడకు ఆనుకొని కరెంట్ ట్రాన్స్ఫార్మర్ ఉండడం వలన అక్కడే ప్రహరీ గోడ కూలిపోవడం వలన వర్ష కాలంలో పిల్లలు కనక మూత్రశాలకు వెళ్ళినట్లయితే తీగలు ఆని కరెంట్ షాక్ వచ్చే ప్రమాదం ఉన్నదని గత సంవత్సరం జూన్ మాసంలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి మల్కాపూర్ గ్రామాన్ని సందర్శించినప్పుడు స్కూల్ ప్రహరీ గోడ యొక్క పరిస్థితి వివరించగా ఎమ్మెల్యే రమణారెడ్డి స్పందించి వెంటనే ప్రహరీ గోడకు నిధులు మంజూరు చేస్తానని ఒప్పుకోవడం జరిగింది. కానీ సంవత్సర కాలమైన ఇప్పటి వరకు కూడా నిధులు మంజూరు చేయలేదని, ప్రహరీ గోడ గురించి ఎంఈఓ కు కూడా తెలియజేయడం జరిగిందని హెడ్మాస్టర్ మానస తెలిపారు. వర్షాకాలంలో భారీగా వర్షాలు కురిస్తే మిగిలిన గోడ కూడా కూలిపోయే ప్రమాదం ఉన్నందున తొందరగా నిధులు మంజూరు చేసి పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించవలసిందిగా ప్రజలు అధికారులను కోరుతున్నారు. అలాగే ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల పైన విస్తృత స్థాయి ప్రచారం చేస్తున్నప్పటికీ ఆచరణలో మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు, పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాలు కూడా లేకుంటే ఏ విధంగా పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చుతా మని తల్లిదండ్రులు, ప్రజలు ఉపాధ్యాయులను ప్రశ్నిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామగల్ల నాగరాజును వివరణ కోరగా స్కూలు ను ఏడవ తరగతి వరకు అప్ గ్రేడ్ చేయిస్తున్నామని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్చాలని కావాల్సిన మౌలిక సదుపాయాలను, కావలసిన నిధులను ప్రభుత్వాధికారులతో, ఎమ్మెల్యే గారితో మాట్లాడి నిధులు మంజూరు చేసే ప్రయత్నం చేస్తానని చెప్పడం జరిగింది.

## మానవ హక్కుల సంఘం అధ్యక్షుడికి సన్మానం



**నాగిరెడ్డిపేట్,జూన్16(ప్రజాజ్యోతి);** మానవ హక్కుల సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడైన బోరంచ సాయిలును మంగళవారం తాండూర్ గ్రామ సర్పంచ్ భూమా యాదాగౌడ్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.ఈ సందర్బంగ ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని, సమాజంలో బాధ్యతలను పెంచేలా అక్షరాలను లెక్కించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉపసర్పంచ్ అభిషేక్,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దివిటీ కిష్టయ్య,ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రభాకర్, సలహాదారుడు సంజీవులు,పార్టీ నాయకులు సంగయ్య,పంచాయతి పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు

## కత్తిపోట్ల కేసు ఛేదన.. ఐదుగురు రిమాండ్



**నందిపేట్, ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలో సంచలనం సృష్టించిన నయీమ్ హత్యాయత్నం కేసును పోలీసులు వేగంగా ఛేదించారు. ఘటనకు పాల్పడిన ఐదుగురు నిందితులను మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై కే. వినయ్ తెలిపారు. రాజ్‌నగర్‌కు చెందిన షేక్ నయీమ్(30)పై పాత కక్షల నేపథ్యంలో ఆదివారం క్యారంబోర్డ్ షాప్ వద్ద కత్తులు, ఇనుపరాడ్లతో దాడి జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనలో నయీమ్‌కు తీవ్ర గాయాలు కాగా, స్థానికులు అతడిని నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు వెల్మల్ క్రాస్‌రోడ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలిపారు.అరెస్టైన వారిలో షేక్ తాహెర్, షేక్ తాలిబ్, షేక్ గాలిబ్ అలియాస్ హమీద్ (నందిపేట్), సయ్యద్ అబ్దుల్ హలీం, ఎస్‌కే ఫజల్ (కామారెడ్డి) ఉన్నారు. నిందితుల నుంచి నాలుగు ఇనుపరాడ్లు, ఒక కత్తి, రెండు మోటార్‌సైకిళ్లు, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## యూరియా పంపిణీ పరిశీలన

జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి





**రామారెడ్డి జూన్ 16 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలము లో యూరియా పంపిణీని పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి.ఆన్లైన్ యాప్ ద్వారా యూరియా పంపిణీ పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు.రైతులు అధైర్య పడవద్దని యూరియా అందుబాటులో ఉందని తెలియచేశారు.ప్రైవేట్ షాపు లను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. అధిక ధరలకు విక్రయించవద్దని సూచించారు. కార్యక్రమంలో ఏడిఏ సుధా మాధురి, ఏవో భానుశ్రీ, వ్యవసాయ విస్తీర్ణాధికారి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని నిర్మాణాలు చేపట్టకూడదు

సర్పంచ్ బండి ప్రవీణ్




**రామారెడ్డి జూన్ 16 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం గ్రామ సర్పంచ్ అధ్యక్షతన భవన నిర్మాణ మేస్త్రీలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామంలో అనుమతులు లేని నిర్మాణాలు చేపట్టవద్దని మరియు కొత్త నిర్మాణాలు చేపట్టే వాళ్ళు సెట్ బ్యాక్ తో నిర్మాణాలు చేపట్టాలి. అని తెలపడం జరిగింది. ఇందిరమ్మ ఇళ్ల విషయం లో జాప్యం చేయవద్దని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ నవీన్,గ్రామ పంచాయతీ సెక్రటరీ రాజు, వార్డ్ మెంబెర్సు పిప్పిరి లింబాద్రి,చింతకుంట భాస్కర్, ఒద్దె రాణి రవి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కుల పంపిణీ

సర్పంచ్ గొబ్బూరి సుధారాణి



**బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్ 16**బీబీపేట మండలంలోని యాడావరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కులు సర్పంచ్ సుధారాణి, హెడ్ మాస్టర్ వెంకట్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. నూతన విద్యా సంవత్సరానికి స్వాగతం పలుకుతూ విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుధారాణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు అనుకూలమైన వాతావరణం కల్పిస్తున్నామని తెలిపారు..విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని సమయపాలన పాటించేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సర్పంచ్ సుధారాణి కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుధారాణి, ఉపసర్పంచ్ రాజు,జి పి ఓ రమేష్, సెక్రెటరీ వెంకటేష్,హెడ్ మాస్టర్ వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గృహహీన పేదలకు సొంతింటి కల సాకారం దిశగా కీలక అడుగు

ఇస్రోజీవాడి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం క్షేత్రస్థాయి పరిశీలన

గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు ప్రాధాన్యం

పారదర్శకంగా అర్హుల ఎంపికకు అధికారుల చర్యలు

ఏం పి ఓ త్రివేద్

స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి గ్రామ పంచాయతీ సెక్రెటరీ గ్రామ పాలక వర్గం సభ్యులు



**కామారెడ్డి రూరల్, జూన్ 16 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గృహహీన నిరుపేద కుటుంబాలకు శాశ్వత నివాసం కల్పించాలనే లక్ష్యంతో కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామంలో మంగళవారం క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో గుడిసెల్లో నివసిస్తూ సొంత ఇల్లు లేని పేద కుటుంబాలను గుర్తించి, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హతలను పరిశీలిస్తూ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. గ్రామంలోని ప్రతి గుడిసెను సందర్శించిన అధికారులు కుటుంబాల ఆర్థిక పరిస్థితి, నివాస స్థితి, భూమి వివరాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి, ఇతర అర్హత ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగేలా పూర్తిస్థాయి పారదర్శకతతో ఎంపిక ప్రక్రియ చేపడుతున్నామని, ఎలాంటి రాజకీయ లేదా వ్యక్తిగత ఒత్తిళ్లకు తావు లేకుండా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే జాబితా రూపొందిస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా దశాబ్దాలుగా గుడిసెల్లో, తాత్కాలిక నివాసాల్లో జీవనం సాగిస్తున్న కుటుంబాలకు శాశ్వత గృహం అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. సొంత ఇంటి కోసం ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు ఈ పథకం ఒక వరంలా మారుతుందని పేర్కొన్నారు. ప్రతి అర్హుడిని గుర్తించి లబ్ధి చేకూరేలా గ్రామస్థులు కూడా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అధికారులతో తమ సమస్యలను వివరించారు. చాలాకాలంగా గుడిసెల్లోనే నివసిస్తున్నామని, వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా తమకు శాశ్వత నివాసం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన వారందరికీ ఇళ్లు మంజూరు చేసి పేదల జీవితాల్లో వెలుగులు నింపాలని గ్రామస్థులు కోరారు.పరిశీలన సందర్భంగా అధికారులు గృహహీన కుటుంబాలతో నేరుగా మాట్లాడి వారి వివరాలను నమోదు చేశారు. పథకానికి సంబంధించి అవసరమైన పత్రాలు, అర్హత ప్రమాణాలు, ఎంపిక విధానం గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. తప్పుడు సమాచారం ఇవ్వకుండా వాస్తవ వివరాలనే అందించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం న్యాయం చేస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ త్రివేద్, స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం గ్రామంలోని పలు ప్రాంతాలను పరిశీలించి, గృహహీన కుటుంబాల వివరాలను సేకరించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో గృహహీనతను తగ్గించి, ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఈ క్షేత్రస్థాయి పరిశీలనలు బాటలు వేస్తున్నాయని గ్రామ ప్రజలు అభిప్రాయపడ్డారు. త్వరలోనే అర్హుల జాబితాను ఖరారు చేసి ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని వారు అధికారులను కోరారు.

# క్యాసంపల్లి అభివృద్ధే లక్ష్యంగా కలెక్టర్‌ను కలిసిన సర్పంచ్ ఆడప శ్యామ్

కొత్త డ్రైనేజీ మంజూరు, మౌలిక వసతుల కల్పనతో పాటు గ్రామ సమస్యల పరిష్కారానికి వినతి

గ్రామ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం సహకారం అందించాలని విజ్ఞప్తి



**కామారెడ్డి, రూరల్ జూన్ 16 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి మండలంలోని క్యాసంపల్లి గ్రామ సమగ్ర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పన, గ్రామంలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రామ సర్పంచ్ ఆడప శ్యామ్ మంగళవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆడప శ్యామ్ మాట్లాడుతూ, క్యాసంపల్లి గ్రామం అభివృద్ధి చెందుతున్నప్పటికీ కొన్ని మౌలిక వసతుల కొరత ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తోందని వివరించారు. ముఖ్యంగా గ్రామంలో సమగ్ర డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల వర్షాకాలంలో మురుగు నీరు వీధుల్లో నిల్వ ఉండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్‌కు తెలియజేశారు. మురుగు నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని, ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణమే కొత్త డ్రైనేజీ నిర్మాణానికి పరిపాలనా అనుమతులు మంజూరు చేసి నిధులు కేటాయించాలని కోరారు. అంతేకాకుండా గ్రామంలోని అంతర్గత సీసీ రోడ్లు, తాగునీటి సరఫరా వ్యవస్థ, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, మురుగు కాలువల నిర్మాణం, గ్రామంలోని ఇతర అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు గ్రామ ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ పడబోమని, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన బాధ్యతగా భావిస్తున్నామని సర్పంచ్ ఆడప శ్యామ్ తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే వరకు అధికారులను కలిసి గ్రామ ప్రయోజనాల కోసం కృషి కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గ్రామంలో ఉన్న సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో పరిశీలించి, నిబంధనల మేరకు అవసరమైన చర్యలు తీసుకునేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హత మేరకు అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని పేర్కొన్నట్లు సమాచారం.
గ్రామాభివృద్ధి కోసం సర్పంచ్ ఆడప శ్యామ్ చేస్తున్న కృషిని గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. గ్రామ సమస్యల పరిష్కారం కోసం జిల్లా అధికారులను కలిసి వినతిపత్రాలు అందజేయడం, అభివృద్ధి పనులకు నిధులు తీసుకురావడానికి నిరంతరం కృషి చేయడం అభినందనీయమని పలువురు గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. త్వరలోనే డ్రైనేజీ నిర్మాణం సహా ఇతర అభివృద్ధి పనులకు ఆమోదం లభించి గ్రామానికి మరింత మేలు జరుగుతుందనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆడప శ్యామ్ పాల్గొని గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారమై క్యాసంపల్లి ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చెందాలని గ్రామస్థులు ఆకాంక్షించారు.

# బాధితులకు భరోసా.. మహిళలు, చిన్నారులకు రక్షణ కవచంగా భరోసా కేంద్రాలు



## అదనపు ఎస్పీ కే. నరసింహారెడ్డి



**కామారెడ్డి ప్రతినిధి జూన్ 16. (ప్రజాజ్యోతి)** మహిళలు, చిన్నారులపై జరిగే హింస, వేధింపుల కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం, రక్షణ, వైద్య సహాయం, కౌన్సెలింగ్, పునరావాస సేవలు సమర్థవంతంగా అందించేందుకు సంబంధిత అన్ని శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని జిల్లా అదనపు ఎస్పీ కే. నరసింహారెడ్డి పేర్కొన్నారు.జిల్లా భరోసా కేంద్రంలో నిర్వహించిన భరోసా కన్వర్జెన్స్ సమావేశంలో మహిళలు, చిన్నారుల సంక్షేమానికి సంబంధించిన వివిధ శాఖల అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ మహిళలు, చిన్నారులపై నమోదవుతున్న కేసుల్లో వేగవంతమైన దర్యాప్తుతో పాటు బాధితులకు అవసరమైన సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్య, న్యాయ, కౌన్సెలింగ్, పునరావాస సేవల కల్పనలో పోలీసు శాఖతో పాటు ఇతర శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు ఒకే వేదికపై అన్ని రకాల సహాయ సేవలు అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కేసుల పరిష్కారంలో ప్రతి శాఖ తన బాధ్యతలను సమయానుకూలంగా నిర్వర్తిస్తూ రిఫరల్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. బాధితులు వివిధ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకే చోట అన్ని సౌకర్యాలు పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు.
ఈ సమావేశంలో డీఎస్పీ మధుసూదన్, భరోసా కోఆర్డినేటర్ కవిత, చైల్డ్‌లైన్ ప్రతినిధులు, సీడబ్ల్యూసీ, జేజేబీ సభ్యులు, డీఎల్ఎస్ఏ ప్రతినిధులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, మహిళా--శిశు సంక్షేమ శాఖ అధికారులు, ఎస్ఈఆర్పీ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, దర్యాప్తు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గ్రామదేవతలకు బోనాలు



**నాగిరెడ్డిపేట్,జూన్16(ప్రజాజ్యోతి);** నాగిరెడ్డిపేట మండలంలోని తాండూరు గ్రామంలోని ముదిరాజుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గ్రామదేవతలకు ఘనంగా బోనాల సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామములోని ముదిరాజుల కులదైవమైన పెద్దమ్మ తల్లి అమ్మవారి ఆలయం నిర్మించి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రథమ వార్షికోత్సవమును పురస్కరించుకొని మూడు రోజులపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు .అందులో భాగంగా గ్రామదేవతలకు పూజారుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి బోనాలు తీశారు. గ్రామంలో ప్రతి ఇంటి నుంచి బోనం తీసి సుమారు 1000 బోనాలు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా డప్పు చప్పుళ్ళు పోతరాజులు శివసత్తుల విన్యాసాలతో గ్రామదేవతలకు బోనాలను సమర్పించారు. అనంతరం మహిళలు గ్రామదేవతలకు ఒడిబియ్యం పోసి,బోనాలను సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తులు మహిళలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం



**నాగిరెడ్డిపేట్,జూన్16(ప్రజాజ్యోతి);** నాగిరెడ్డి పేట్ మండలంలోని ధర్మారెడ్డి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో మొదటి తరగతిలో చేరిన విద్యార్థులకు సామూహిక అక్షరాబ్యాసం నిర్వహించారు. మంగళవారం పాఠశాలలోని సర్పంచ్ లక్ష్మీనారాయణ,ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పిల్లలకు పలకలపై అక్షరాలు నేర్పించారు.అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. అక్ష్ అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు యునిఫామ్ లను సర్పంచ్ లక్ష్మీనారాయణ పంపిణీ చేశారు.సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ బడి...అమ్మ ఒడి లాంటిదని ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్య లభిస్తుందని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ జోడుజయరాజ్,పాఠశాల ఉపాధ్యాయురాలు జ్యోతి, ప్రతిభా,అంగన్వాడి సమన్వయకర్త వజ్రవ్వ,పంచాయితీ పాలక వర్గ సభ్యులు, విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



**గాంధారి, జూన్ 16 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని తిప్పారం ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించి పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన తిప్పారం గ్రామ సర్పంచ్ ప్రమోద్ మాధవరావు విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి- ప్రజాప్రతినిధులు




**గాంధారి, జూన్ 16 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని తిప్పారం తండాలో మంగళవారం బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగారాం నాయక్, ఉపసర్పంచ్ మంజ గోపాల్, వార్డు సభ్యుడు తాన్సింగ్, గ్రామ పెద్ద పెంటయ్య, గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు గ్రామంలో ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులను కలిసి తమ పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. తండాలో ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు చదివే ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాభ్యాసం కొనసాగించేలా తల్లిదండ్రులు సహకరించాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు పలు సౌకర్యాలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఖర్చులు భరించాల్సిన అవసరం లేదని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని బడిబాట కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

# ఇందిరమ్మ గృహాల మంజూరు ప్రక్రియలో కీలక ముందడుగు

**ఇస్రోజీవాడి గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ఫోటో క్యాప్చర్ కార్యక్రమం**

**లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి వివరాల నమోదు చేసిన అధికారులు**

**పారదర్శకంగా పథకం అమలుకు క్షేత్రస్థాయిలో విస్తృత పరిశీలన**

**అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని అధికారుల స్పష్టం**



**కామారెడ్డి, రూరల్ జూన్ 16 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ద్వారా అర్హులైన నిరుపేద కుటుంబాలకు శాశ్వత గృహాలను అందించాలనే లక్ష్యంతో క్షేత్రస్థాయిలో అధికారులు విస్తృతంగా పనిచేస్తున్నారు. ఈ పథకం అమలులో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, ప్రతి లబ్ధిదారుడి వివరాలను ప్రత్యక్షంగా ధృవీకరించే కార్యక్రమాలు వేగవంతం చేశారు. ఇందులో భాగంగా కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గూడెం గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల ఫోటో క్యాప్చర్ కార్యక్రమాన్ని నిర్వహించి, లబ్ధిదారుల ఇళ్లను అధికారులు ప్రత్యక్షంగా సందర్శించి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ) రాము, గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్, గ్రామ కరోబార్ కొప్పుల రాకేష్ పాల్గొని గ్రామంలోని ఇందిరమ్మ గృహాలకు ఎంపికైన లబ్ధిదారుల ఇళ్లను సందర్శించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఇంటి స్థితిగతులను పరిశీలించి, ఫోటో క్యాప్చర్‌తో పాటు అవసరమైన వివరాలను నమోదు చేశారు.

ఫోటో క్యాప్చర్ ప్రక్రియలో భాగంగా లబ్ధిదారుల నివాస పరిస్థితులు, ఇంటి స్థలం, కుటుంబ సభ్యుల వివరాలు, ఆర్థిక పరిస్థితి, గృహ అవసరం వంటి అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేశారు. ఇందిరమ్మ గృహ పథకం నిజమైన అర్హులకు మాత్రమే అందేలా ప్రతి వివరాన్ని జాగ్రత్తగా పరిశీలించి డిజిటల్ రికార్డుల్లో నమోదు చేశారు. ఎలాంటి పొరపాట్లు లేదా అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా పథకం అమలు జరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఏఈ రాము మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు ప్రతి లబ్ధిదారుడి ఇంటిని ప్రత్యక్షంగా సందర్శించి ఫోటో క్యాప్చర్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తయిన అనంతరం సంబంధిత వివరాలను ఉన్నతాధికారులకు పంపించి తదుపరి చర్యలు వేగవంతం చేయనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం గృహ సౌకర్యం కల్పించాలనే సంకల్పంతో పనిచేస్తోందని ఆయన వివరించారు. గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్ మాట్లాడుతూ, గ్రామంలో ఒక్క అర్హ కుటుంబం కూడా పథకానికి దూరం కాకుండా ప్రతి ఇంటిని గుర్తించి అధికారులతో కలిసి పరిశీలిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ గృహ పథకం పేదల జీవితాల్లో వెలుగులు నింపే సంక్షేమ కార్యక్రమమని, సొంత ఇంటి కలను సాకారం చేసే చారిత్రాత్మక పథకమని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు కూడా అవసరమైన ధ్రువపత్రాలు సమర్పించి అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. గ్రామ కరోబార్ కొప్పుల రాకేష్ మాట్లాడుతూ, ఫోటో క్యాప్చర్ కార్యక్రమం పూర్తిగా పారదర్శకంగా కొనసాగుతోందని, గ్రామ ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా అధికారులకు సహకరించాలని సూచించారు. ప్రతి అర్హ లబ్ధిదారునికి ప్రభుత్వ పథకం ప్రయోజనం అందేలా గ్రామస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు. ఇందిరమ్మ గృహ పథకం ద్వారా సొంత ఇంటి కల నెరవేరబోతుందనే ఆశతో గ్రామంలోని పేద కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా గృహరహిత కుటుంబాలకు శాశ్వత నివాసం కల్పించడంతో పాటు వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో సంక్షేమ ఫలాలు ప్రతి పేద కుటుంబానికి చేరేలా ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వారు అభినందించారు.

ఇస్రోజీవాడి గూడెం గ్రామంలో నిర్వహించిన ఈ ఫోటో క్యాప్చర్ కార్యక్రమం ద్వారా ఇందిరమ్మ గృహాల మంజూరు ప్రక్రియ మరింత వేగవంతం కానుందని అధికారులు తెలిపారు. గ్రామ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ రాము, గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్, గ్రామ కరోబార్ కొప్పుల రాకేష్ పాల్గొని ఇందిరమ్మ గృహాల ఫోటో క్యాప్చర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**భూంపల్లి జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాల పంపిణీ**

**ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు**

**గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్**

**తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంచుకుని పిల్లలను చేర్పించాలని పిలుపు**



**సదాశివనగర్, జూన్ 16 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని భూంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మంగళవారం కొత్త విద్యా సంవత్సరం సందర్భంగా విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను పంపిణీ చేసి వారి విద్యాభ్యాసానికి శుభారంభం పలికారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలతో సందడిగా మారింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్య అనేది ప్రతి విద్యార్థి జీవితాన్ని తీర్చిదిద్దే గొప్ప ఆయుధమని అన్నారు. నేటి విద్యార్థులే రేపటి భారతదేశానికి బంగారు భవిష్యత్తు అని పేర్కొంటూ, విద్యార్థులు చిన్నప్పటి నుంచే క్రమశిక్షణ, పట్టుదల, లక్ష్యసాధనతో చదువుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని చెప్పారు. ప్రభుత్వం విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, స్కాలర్‌షిప్‌లు, డిజిటల్ విద్య వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధనతో పాటు అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. విశాలమైన తరగతి గదులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, డిజిటల్ బోధన, పరిశుభ్రమైన వాతావరణం, క్రీడా సౌకర్యాలు, గ్రంథాలయాలు, ప్రయోగశాలలు వంటి అన్ని వసతులు ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్నారని పేర్కొన్నారు. అందువల్ల ప్రభుత్వ పాఠశాలలు నేడు ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని స్థాయిలో అభివృద్ధి చెందాయని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలపై ఉన్న అపోహలను తల్లిదండ్రులు వీడి ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంచుకోవాలని సర్పంచ్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, నైతిక విలువలకు, సామాజిక బాధ్యతలకు పెద్దపీట వేస్తూ విద్యాబోధన జరుగుతోందని చెప్పారు. గ్రామంలోని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందాలని ఆయన కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోకేశ్వర్ మాట్లాడుతూ, విద్యార్థులు ప్రభుత్వం అందజేస్తున్న పాఠ్యపుస్తకాలను సక్రమంగా వినియోగించుకొని ప్రతిరోజూ పాఠాలు చదవాలని సూచించారు. ఉపాధ్యాయులు అందించే బోధనను శ్రద్ధగా ఆలకిస్తూ, సందేహాలను నివృత్తి చేసుకుంటూ చదివితే ఉన్నత ఫలితాలు సాధించవచ్చని చెప్పారు. విద్యార్థులలో చదువుతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, నైతిక విలువలు పెంపొందేలా ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని చెప్పారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలను కేవలం పరీక్షల కోసమే కాకుండా విజ్ఞానాన్ని పెంపొందించుకునే సాధనంగా భావించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ప్రతిరోజూ పాఠశాలకు పంపించాలని, ఉపాధ్యాయులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ వారి అభ్యాసాన్ని పరిశీలించాలని కోరారు. పాఠ్యపుస్తకాల పంపిణీ సందర్భంగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. కొత్త పుస్తకాలు అందుకోవడంతో ఆనందం వ్యక్తం చేస్తూ ఈ విద్యా సంవత్సరంలో మరింత కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధిస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని, ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించేలా ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దానే రాజయ్య, వార్డు సభ్యుడు ముకుందగారి సుధాకర్ రావు, ప్రధానోపాధ్యాయులు లోకేశ్వర్, ఉపాధ్యాయులు మాలతి, చింతాల లింగం, ముత్తన్న, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, విద్యా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రతిజ్ఞ చేశారు. కొత్త విద్యా సంవత్సరం ప్రతి విద్యార్థికి విజయవంతంగా ఉండాలని ఆకాంక్షిస్తూ కార్యక్రమాన్ని ముగించారు.

## ముడేగంలో ఘనంగా "అమ్మ మాట -- అంగన్వాడీ బాట" కార్యక్రమం

**చిన్నారుల బంగారు భవిష్యత్తుకు అంగన్వాడీలే పునాది**

**సర్పంచ్ గంగాధర్**

**తల్లిదండ్రుల్లో అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యం**





**సదాశివనగర్, జూన్ 16 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం ముడేగాం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "అమ్మ మాట -- అంగన్వాడీ బాట" కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, ప్రాథమిక విద్య, గర్భిణీలు, బాలింతల సంక్షేమం, తల్లిదండ్రుల్లో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గంగాధర్ మాట్లాడుతూ, సమాజ అభివృద్ధికి చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదల అత్యంత ముఖ్యమని అన్నారు. పిల్లల జీవితానికి తొలి పాఠశాల కుటుంబమే అయినప్పటికీ, వారి సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు కేవలం పోషకాహారం మాత్రమే కాకుండా, ఆటల ద్వారా విద్య, మానసిక వికాసం, పరిశుభ్రత అలవాట్లు, సామాజిక విలువలు కూడా నేర్పిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రతి తల్లి తన బిడ్డను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని, పిల్లల ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ హెచ్ఎం విష్ణువర్ధన్ రెడ్డి. అంగన్వాడి చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పోషకాహారం, సమతుల ఆహారం ప్రాముఖ్యత, గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాలింతల ఆరోగ్య సంరక్షణ, చిన్నారులకు సమయానికి టీకాలు వేయించడం, వ్యక్తిగత పరిశుభ్రత, అంగన్వాడీ కేంద్రాల్లో అందించే సేవలపై విస్తృతంగా వివరించారు. చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లులు ప్రభుత్వం చేపడుతున్న "అమ్మ మాట -- అంగన్వాడీ బాట" కార్యక్రమాన్ని అభినందిస్తూ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు చిన్నారుల ఆరోగ్యాభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగాధర్. ఉప సర్పంచ్ గ్రామ పాలకవర్గ సభ్యులు, అంగన్వాడీ సిబ్బంది విద్యార్థుల తల్లులు, చిన్నారులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం, అంగన్వాడీ సేవల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడంతో పాటు, ప్రతి కుటుంబం అంగన్వాడీ కేంద్రాలతో అనుబంధాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

## 12 ఏళ్లలో ఎమ్మెల్యే చేయలేనిది..

## బీజేపీ కృషితో 4 కోట్ల స్కూల్ నిర్మాణం!

**మదీనాగూడా ప్రభుత్వ పాఠశాల పునర్నిర్మాణానికి భూమిపూజ**

**విర్టూసా ఫౌండేషన్ సి.ఎస్.ఆర్ నిధులతో ఆధునిక భవనం**

**ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ నేత రవికుమార్ యాదవ్ పాల్గొనడం**

**శేరిలింగంపల్లి:** హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని మదీనాగూడా గ్రామంలో ప్రభుత్వ మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాల పునర్నిర్మాణానికి మంగళవారం ఘనంగా భూమిపూజ నిర్వహించారు. విర్టూసా (ఎతితీబిబీబజీ) ఫౌండేషన్ సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా రూ.4 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ నిర్మాణ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, కంపెనీ ప్రతినిధులు, స్థానిక ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సి.ఎస్.ఆర్ నిధులను వినియోగించేందుకు ముందుకు వచ్చిన విర్టూసా ఫౌండేషన్‌ను అభినందించారు. పేద విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు అందించేందుకు కార్పొరేట్ సంస్థలు మరింత బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ.. "12 సంవత్సరాలుగా స్థానిక ఎమ్మెల్యే చేయలేని పనిని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మార్గదర్శకత్వంలో బీజేపీ నాయకుల కృషితో సాధించగలిగాం. బీజేపీ మాటలతో కాదు.. చేతలతో చేసి చూపించే పార్టీ. మదీనాగూడా పాఠశాల పునర్నిర్మాణం ఇందుకు నిదర్శనం" అని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మరిన్ని సంస్థలు సి.ఎస్.ఆర్ నిధులతో ముందుకు రావాలని ఆయన కోరారు. కార్పొరేట్ సంస్థల ప్రతినిధులతో సమావేశమై ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమం సందర్భంగా స్థానిక ప్రజలు మదీనాగూడా పాఠశాలలో 10వ తరగతి వరకు తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీని కోరారు. దీనిపై స్పందించిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంబంధిత ప్రభుత్వ అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకునేలా చూస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బోయిని మహేష్ యాదవ్, ఫౌండేషన్ సభ్యులు కృష్ణ ఎద్దుల, వాసు, ఇందార్, పూజా, సుబ్బారావు, సురేష్ బాబు, అరుణ, కేవీ, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, జితేందర్, సురేష్ యాదవ్, కుమార్ యాదవ్, విజయేందర్, పద్మ, వినయ, బిందు, శ్రీనివాస్ యాదవ్, మనోజ్, ప్రసాద్ రెడ్డి, శ్రీశైలం కురుమ, పార్వతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## సన్న వడ్ల రైతులకు సర్కార్ గుడ్‌న్యూస్..

**వ్యవసాయ సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు!**

**హైదరాబాద్ :** తెలంగాణలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వ్యవసాయ శాఖపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో రైతులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు సాంకేతికత వినియోగాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో బోనస్ అందించే ఏడు రకాల సన్న వడ్ల విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ విత్తనాలను సబ్సిడీపై రైతులకు అందించడంతో పాటు రైతు వేదికల ద్వారా పంపిణీ చేయాలని ఆదేశించారు. సన్న వడ్లు పండించే రైతుల పూర్తి వివరాలను సేకరించాలని, ధాన్యం దిగుబడులపై వ్యవసాయ శాఖకు సంపూర్ణ అవగాహన ఉండాలని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో అమలు చేస్తున్న పైలెట్ ప్రాజెక్టును మరింత విస్తరించాలని ముఖ్యమంత్రి సూచించారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత వినియోగాన్ని పెంచాలని, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను వ్యవసాయ సేవల్లో ఉపయోగించాలని చెప్పారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని నోడల్ ఏజెన్సీగా నియమించి, విత్తనాల సరఫరా నుంచి ధాన్యం కొనుగోలు వరకు వ్యవసాయ శాఖ, సివిల్ సప్లయిస్, అగ్రికల్చర్ యూనివర్సిటీ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మార్క్‌ఫెడ్ నష్టాలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, ఆయిల్‌ఫెడ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఎరువుల పంపిణీలో పారదర్శకత కోసం ప్రత్యేక యాప్‌ను అభివృద్ధి చేయాలని, యాప్ ద్వారా బుక్ చేసుకున్న యూరియాను రైతు వేదికల ద్వారా పంపిణీ చేయాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్లకు యూరియా పంపిణీ బాధ్యతలు అప్పగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. అదేవిధంగా ఎరువుల కేటాయింపులపై కేంద్ర ప్రభుత్వానికి నిరంతరం లేఖలు రాయాలని, రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉత్పత్తి అయ్యే ఎరువులను తెలంగాణకే కేటాయించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సీఎం స్పష్టం చేశారు. ఈ అంశంపై అన్ని పార్టీల ఎంపీలతో సమావేశం నిర్వహించాలని కూడా సూచించారు.

## మహిళా లెక్చరర్‌కు అసభ్యకర మెసేజ్‌లు..

**సీన్‌కట్‌చేస్తే.. కాంట్రాక్టర్ కుమారుడికి ఊహించని షాక్..**

**మెదక్ :** మెదక్ జిల్లా కౌడిపల్లిలోని దారుణం వెలుగు చూసింది. స్థానికంగా గిరిజన గురుకుల కాలేజీలో విధులు నిర్లవహిస్తున్న లెక్చరర్‌పై కన్నేసిన క్యాటరింగ్ కాంట్రాక్టర్ కుమారుడు.. ఆమెను వేధింపులకు గురి చేయడంతో పాటు దాడికి కూడా పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదుతో ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మెదక్ జిల్లా కౌడిపల్లిలోని గిరిజన గురుకుల కాలేజీలో దారుణం చోటు చేసుకుంది. విద్యాబుద్ధులు నేర్పే మహిళా లెక్చరర్‌కే రక్షణ కరువైంది. గత ఆరు నెలలుగా ఓ కిరాతకుడు ఆమెను మానసికంగా వేధిస్తూ, చివరకు కాలేజీలోనే ఆమెపై భౌతిక దాడికి తెగబడ్డాడు. క్యాటరింగ్ కాంట్రాక్టర్ కుమారుడి ఆగడాలపై బాధితురాలు కౌడిపల్లి పోలీసులను ఆశ్రయించింది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మెదక్ జిల్లా కౌడిపల్లి (మం) కేంద్రంలోని గిరిజన గురుకుల మహిళా కళాశాలలో క్యాటరింగ్ కాంట్రాక్ట్ నిర్వహిస్తున్న తన తండ్రి అండాతో రమేష్ అనే యువకుడు రెచ్చిపోయాడు. ఆ కాలేజ్‌లో విధులు నిర్వహిస్తున్న ఓ మహిళా లెక్చరర్‌పై కన్నేసిన రమేష్.. ఎలాగోలా ఆమె ఫోన్ నెంబర్ సంపాదించి, నిరంతరం డబుల్ మీనింగ్ వచ్చేలా అసభ్యకరమైన మెసేజ్‌లు చేయడం స్టార్ట్ చేశాడు. దాదాపు గత 6 నెలలుగా ఇలానే ఆమెను తీవ్ర వేధింపులకు గురిచేశాడు. రమేష్ ప్రవర్తన పై పలు మార్లు హెచ్చరించినప్పటికీ అతనిలో ఎలాంటి మార్పు రాలేదు. పైగా అతని వేధింపులు రోజురోజుకూ మితిమీరిపోయాయి.. ఈ క్రమంలోనే ఈ నెల 12వ తేదీన రమేష్ ఏకంగా గురుకుల కాలేజీ ప్రాంగణంలోకి చొరబడి.. ఒంటరిగా ఉన్న లెక్చరర్‌ను భయభ్రాంతులకు గురిచేశాడు. అంతటితో ఆగకుండా అందరి ముందే ఆమె చెంప పై బలంగా కొట్టి దౌర్జన్యానికి దిగాడు.. కాలేజీలోనే లెక్చరర్ పై దాడి జరగడంతో గురుకులంలో తీవ్ర కలకలం రేగింది. ఇక రమేష్ వేధింపులు, దాడి పై తీవ్రగ్భ్రాంతికి గురైన బాధిత మహిళా లెక్చరర్.. చివరకు కౌడిపల్లి పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. లెక్చరర్ ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు నిందితుడు రమేష్‌పై కేసు నమోదు చేశారు. మహిళా లెక్చరర్‌కు రక్షణ కల్పించడంతో పాటు, నిందితుడిని కఠినంగా శిక్షించాలని తోటి ఉపాధ్యాయులు, మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## ఈనెల 21న నీట్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి:

**కరీంనగర్ :** కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 21న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్టీఏ ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహించే నీట్ పరీక్షను భద్రత నడుమ పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో విద్య, వైద్య, ఆర్టీసీ, పోలీస్, ఎన్పీడీసీఎల్ శాఖల అధికారులతో నీట్ పరీక్ష నిర్వహణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలోని ఏడు పరీక్ష కేంద్రాల్లో 3,001 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. పరీక్ష మధ్యాహ్నం రెండు గంటల నుంచి 5:15 గంటల వరకు ఉంటుందని..ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని పేర్కొన్నారు. గతంలో కంటే ఈసారి పరీక్షకు 15 నిమిషాలు ఎక్కువ సమయం ఉంటుందన్నారు. అభ్యర్థులు పాస్ ఫోటో, గుర్తింపు కార్డు, అడ్మిట్ కార్డు వెంట తెచ్చుకోవాలన్నారు. ఆభరణాలు, షూలు ధరించి రావద్దని,నిబంధనలు విధిగా పాటించాలని అభ్యర్థులకు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల నిర్వహణ, అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులను, పరీక్ష కేంద్రం వద్ద మందులతో శిబిరం ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.పరీక్షకు రెండు రోజుల ముందే

# కేసీఆర్ వి స్కీంలు.. రేవంత్ వి స్కాంలు..

## రైతులు, పేదలంటే రేవంత్ కి మనసు్స లేదన్న హరీష్ రావు

**కమీషన్ల పనులే రేవంత్ చేపడుతున్నాడు**

**మంత్రులు పొన్నం, అడ్లూరికి వారి శాఖల్లో ఏం జరుగుతుందో తెలియదు..**

**తెలంగాణ బాగుండాలంటే కేసీఆర్ మళ్లీ గెలువాలి**



**తిమ్మాపూర్ :** తెలంగాణ ప్రభుత్వం ఏర్పాడ్డాక కేసీఆర్ హయాంలో స్కీంలు చేపడితే కాంగ్రెస్ పాలనలో రేవంత్ సర్కారు స్కాంలకు పాల్పడుతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. కరీంనగర్ జిల్లా అల్గునూర్ లో మానకొండూర్ నియోజకవర్గ స్థాయి డిజిటల్ సభ్యత్వ నమోదు తో పాటు సర్ పై విస్తృత స్థాయి సన్నాహాక సమావేశం మంగళవారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన హరీష్ రావుకు అల్గునూర్ లో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ... మేనిఫెస్టోలో చెప్పని కేసీఆర్ ప్రభుత్వంలో రైతు బంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మీ లాంటి స్కీంలను కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తే... సివిల్ సప్లైలో, సింగరేణిలో, హామ్ రోడ్లలో, పిల్లలకు అన్నం పెట్టే గుడ్లలో, బట్టలలో స్కాంలు రేవంత్ సర్కాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఉపాధి కూలీలకు రూ.12వేలు ఇవ్వడం లేదని, మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న రేవంత్ కుటుంబం కోటీశ్వరులు అవుతున్నారని విమర్శించారు.

జిల్లాకు చెందిన బీసీ, ఎస్సీ సంక్షేమ మంత్రులకు తెలియకుండా స్కాంలు జరుగుతున్నాయని, జిల్లా పరువు పోతుందని, రూ.2వేల కోట్ల స్కాం జరిగినా వారికి తెలియలేదని, ఇందులో ఎనుమల వారిదే రాజ్యం నడుస్తోందన్నారు. పతకాల అమలుకు ఖజానా లేదంటున్న రేవంత్ ఫుట్ బాల్ ఆటకి, అందాల పోటీలకు, వాస్తు పేరుతో సచివాలయ పనులకు, పలుచోట్ల క్యాంపు ఆఫీసులకు వందల కోట్లు ఖర్చు చేస్తున్నాడని, ఆయనకు రైతులు, మహిళల పట్ల, పేదల పట్ల మనసు్స లేదని విమర్శించారు. మన సొమ్మును ఇతర రాష్ట్రాల్లో ప్రకటనలకు, ఎన్నికలకు, ఢిల్లీకి పంపిస్తున్నాడని ఆరోపించారు. కమీషన్లు రావని పేదల పథకాలు అమలు చేయడం లేదని, కమీషన్లు వచ్చే పనులను రేవంత్ చేపడుతున్నాడని విమర్శించారు. ఓట్లు పెట్టి దేవుణ్ణి మోసం చేసిన ఎగువేతల రేవంత్ రెడ్డి విద్యార్థులను, నిరుద్యోగులను, రైతులను. మోసం చేస్తున్నాడని అన్నారు.

ఎగవేతల రేవంత్ అంటే తనపై తిమ్మాపూర్ స్టేషన్ లో కేసు పెట్టినారని, ఇటీవల నోటీసులు ఇచ్చారని, ఆయన ఎగవేతల రేవంత్ అని మరోసారి అన్నారు. రైతు బంధు రూ.19వేల కోట్లు ఎగబెట్టారని అన్నారు. కేసీఆర్ హాయాంలో కరోనా లాంటి క్లిష్ట పరిస్థితుల్లో సైతం ఏనాడు ఆపలేదని గుర్తు చేశారు. రైతు భీమా ప్రీమియం గడువు పూర్తయి నాలుగు నెలలు అయిందని, రైతులు చనిపోతే ఆ కుటుంభాల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. డిస్కం పేరుతో రైతులకు విద్యుత్తు కోతను తీసుకురానున్నారని ఆరోపించారు. రిజర్వాయర్లు, మెయిన్ కెనాల్స్ పూర్తి చేసి వేల ఎకరాలకు నీరిచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వముదేనని, పిల్ల కాలువలు పూర్తి చేస్తే మరిన్ని ఎకరాలకు నీరు అందించవచ్చున్నారు. అడుగడుగునా రైతులను వేధిస్తున కాంగ్రెస్ కి ఎవరైనా ఓటు వేస్తారా అంటూ ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టి వేధిస్తున్న కాంగ్రెస్ ఓటమి అంచున ఉందన్నారు. వద్దుకొనే తెలివిలేని రేవంత్ బీఆర్ఎస్ ని మొలకెత్తనివ్వనని అంటున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ పరిస్థితి ఆయనకు అర్థమైందని, ఆయన పని అయిపోయినందునే అధికారులు ఆయన మాట వినడం లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ బాగుండాలంటే బీఆర్ఎస్ మళ్లీ గెలిచి కేసిఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమంలో మానకొండూర్ నియోజకవర్గ ప్రజలు మనస్ఫూర్తిగా ఉద్యమం చేసినారని, 2001లో అన్నీ జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలను గెలుపొందిన నియోజకవర్గములో కరుడుగట్టిన కార్యకర్తలున్నారని అన్నారు.

**డిస్కం బూతం రాబోతుంది...**

కేసీఆర్ ప్రభుత్వంలో 24 గంటల నాణ్యమైన కరెంటు ఇస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వంలో పదకొండు గంటలకు తగ్గిందని, రైతు డిస్కంను ప్రవేశపెట్టి ఆరు ఏడు గంటలకే కుదించనున్నారని తెలిపారు. రైతు డిస్కం పేరిట సోలార్, విండ్ పవర్ ఇచ్చేలా చూస్తున్నారని, రాత్రి పూట కరెంటు ఎలా వస్తుందని ఆయన ప్రశ్నించారు. రైతుల ఉసురు తీసేందుకు రైతు డిస్కంలను తీసుకురానున్నారని ఆరోపించారు. ఇలాంటి రేవంత్ కి రైతులు ఎవరైనా ఓటు వేస్తారా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ రైతులు సైతం కేసీఆర్ ని గుర్తు చేస్తున్నారని, రేవంత్ కి ఓటు వేసేందుకు సిద్దంగా లేరని ఆన్నారు.

**రీఎంబర్స్ మెంట్..**

రీఎంబర్స్ మెంట్ ని నిధులు విడుదల చేయకపోవడంతో కళాశాలల్లో సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని హరీష్ రావు ఆరోపించారు. బలహీన వర్గాల పిల్లలంటే రేవంత్ కి ఇష్టం లేదన్నారు. ఇప్పటి వరకు సీఎం, మంత్రులు రీ ఎంబర్స్ మెంట్ విషయం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఉన్నత విద్యకు 30లక్షల మంది విద్యార్థులు దూరమై ఒక తరం వెనుకబడే ప్రమాదం ఉందన్నారు. కాంట్రాక్టర్లకు డబ్బులు ఇస్తున్న రేవంత్ సర్కారు పేద విద్యార్థులకు ఇవ్వడానికి మనసు్స రావడం లేదని విమర్శించారు. రెండు లక్షల ఉద్యోగాలిస్తామని చెప్పిన రేవంత్ కేవంల 16వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని, నిరుద్యోగులను మోసం చేసిందని ఆరోపించారు.

**రిజర్వార్ల ఘనత మాదే...**

తెలంగాణ ఏర్పడ్డాక రాష్ట్రాన్ని సస్యశ్యామం చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని, 23 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరందంచినట్లు తెలిపారు. ప్రాజెక్టులు, ప్రధాన కాలువలు పూర్తి చేసినట్లు, పిల్ల కాలువలు అక్కడక్కడా పూర్తి చేస్తే మరిన్ని ఎకరాలకు నీరు అందించవచ్చున్నారు.

**మన ఓట్లు జాగ్రత్త...**

ప్రతీ 20 ఏళ్లకోసారి ఓటరు జాబితా సవరణ (సర్) ని ఎన్నికల కమీషన్ చేపడుతుందని, దీనిపై బీఆర్ఎస్ కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. విచారణ సమయంలో అధికారుల వెంట బీఆర్ఎస్ బూత్ ఇంచార్జీలు ఉండాలని సూచించారు. రివిజన్ సమయంలో ఇతర పార్టీల వారి పేర్లను తొలగించే ప్రమాదం ఉందని, జాగ్రత్తగా గమనించాలని తెలిపారు. మన ఓట్లు పోకుండా చూసుకోవాలని, రివిజన్ విషయంలో ఓట్లు కోల్పోతే అప్పీలు చేసుకునే అవకాశం ఉందని, అప్పీలు ద్వారా ఓటు హక్కు తెచ్చుకోవచ్చున్నారు. ఈ సమావేశమంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణా రావు, ఇంచార్జీ రవీంధర్ రావు, కార్పోరేటర్ కాల్వ మల్లేశం, నాయకులు రవీందర్ సింగ్, ఎర్రోళ్ల శ్రీనివాస్, చల్ల హరిశంకర్, కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, రావుల రమేష్, సిద్దం వేణు, శేఖర్ గౌడ్, స్వామిరెడ్డి, ఏకానందం, నాయిని వెంకట రెడ్డి, రవీంధర్ రెడ్డి, వెంకన్న, మహిపాల్, రెడ్డి, పొన్నం అనిల్ గౌడ్, గడ్డం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో వింత వాతావరణం

## ఓ వైపు ఎండలు... మరో వైపు వానలు

**హైదరాబాద్ :** గాణ ప్రభుత్వం అప్రమత్తం అయింది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన తర్వాత స్పందించడం కంటే, వాటి ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి నివారణ చర్యలు చేపట్టాలని తెలంగాణ రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్‌రెడ్డి సూచనల మేరకు రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు రెవెన్యూ, విపత్తుల నిర్వహణ యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో సాయంత్రం తరువాత ఒకట్రెండు చోట్ల వర్షం పడే అవకాశం ఉందని తెలంగాణ వెదర్ మ్యాన్ అంచనా వేశారు. ఎల్ నినో ప్రభావంతో జూన్ 15 దాటినా కూడా ఏపీ, తెలంగాణలో భారీ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇంకా తెలుగు రాష్ట్రాల్లో ఏసీలు, కూలర్లు వాడుతుండటమే అందుకు నిదర్శనంగా చెప్పవచ్చు.

**19 నుంచి వారం రోజులు భారీ వర్షాలు**

ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు రాష్ట్రమంతటా విస్తరిస్తున్నాయి. బుధవారం, గురువారాల్లో ఉత్తర, దక్షిణ, మధ్య తెలంగాణ జిల్లాల్లో పలుచోట్ల ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. జూన్ 19వ తేదీ నుంచి తెలంగాణవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని, వారం రోజులపాటు ఈ ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేసినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. జూన్ 1 నుంచి జూన్ 15 వరకు రాష్ట్రంలో సాధారణ వర్షపాతం 54.9 మిల్లీమీటర్లు నమోదు కావాల్సి ఉండగా.. ప్రస్తుతం 10 శాతం లోటుతో 49.2 మి.మీ నమోదైందని తెలిపారు. భారీ వర్షాల హెచ్చరికలతో అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు విపత్తుల నిర్వహణ శాఖ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలన్నారు. వరద ముంపునకు గురయ్యే లోతట్టు ప్రాంతాలను ముందుగానే గుర్తించి, ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడేలా చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు.



**ఓవైపు వర్షాలు.. మరోవైపు వడగాల్పులు**

రాష్ట్రంలో విచిత్రమైన వాతావరణ పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఒకవైపు భారీ వర్షాల హెచ్చరికలు ఉన్నప్పటికీ సోమవారం నాడు ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల్లోని పలు మండలాల్లో తీవ్రమైన వడగాలులు వీచాయి. ఈ జిల్లాల్లో సాధారణం కంటే 4.6 డిగ్రీల వరకు అధికంగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హైదరాబాద్, మహబూబ్‌నగర్ మినహా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ సాధారణం కంటే 3 డిగ్రీల మేర పగటి ఉష్ణోగ్రతలు పెరిగాయి. నేడు (జూన్ 16న) కూడా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పలుచోట్ల వడగాలులు వీచనున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. కాగా, నిన్న గరిష్టంగా వికారాబాద్ జిల్లా రాపోలులో 4.4 సెం.మీ. వర్షపాతం నమోదయింది.

**ఏపీలో పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు.. కొన్నిచోట్ల తీవ్రమైన ఎండలు**

ఆంధ్రప్రదేశ్‌లో ఒకవైపు ఎండ తీవ్రత, మరోవైపు పిడుగులతో కూడిన వర్షాలు కురిసే విచిత్రమైన వాతావరణ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వాతావరణం వేగంగా మారుతోందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. ముఖ్యంగా విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని, మిగతాచోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఇక కోస్తాంధ్రలోని మిగిలిన జిల్లాలతో పాటు రాయలసీమ పరిధిలోని చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కూడా అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ముఖ్యంగా శ్రీకాకుళం, మన్యం, విజయనగరం జిల్లాల్లో పిడుగులు పడే తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని హెచ్చరించింది. అంతకుముందు సోమవారం నాడు కూడా ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసిన సంగతి తెలిసిందే.మరోవైపు రాష్ట్రంలో ఎండల ప్రభావం కూడా గట్టిగానే ఉందని అధికారులు తెలిపారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో అనవసరంగా బయటకు రాకూడదని, ఒకవేళ అత్యవసర పనులపై బయటకు వెళ్లాల్సి వస్తే చెవుల్లోకి నేరుగా వేడిగాలి వెళ్లకుండా తలకు గుడ్డ కట్టుకోవడం లేదా టోపీలు ధరించడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

## నోట్ల కట్టలపైనే నరహరి నిద్ర

**హైదరాబాద్ :** తనిఖీలు చేపట్టారు. ల్యాండ్స్ అండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ సుంకరి నరహరి ఇళ్లు, ఆస్తులపై ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలు రావడంతో ఉదయం నుంచే నరహరి నివాసాలు, కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు చేపట్టింది. హైదరాబాద్ పాతబస్తీలోని ఛత్రినాకలో ఉన్న నరహరి నివాసంతో పాటు ఆయన ఆఫీసు, బంధువుల ఇళ్లు, సన్నిహితుల ఇళ్లు సహా మొత్తం 11 ప్రాంతాల్లో అధికారులు ఏకకాలంలో మెరుపు దాడులు చేశారు.ల్యాండ్స్ అండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ సుంకరి నరహరి ఇంట్లో భారీగా నగదు లభ్యమైంది. దాదాపు 1.10కోట్ల నగదును ఏసీబీ గుర్తించింది. పడక గదిలో బెడ్ కింద నగదు స్వాధీనం చేసుకున్నారు. నోట్ల కట్టలను బెడ్ గా చేసుకుని అధికారి నిద్రిస్తున్నాడని గుర్తించిన ఏసీబీ అధికారులు షాకవుతున్నారు. ఏసీబీ అధికారులు ఈ సోదాల్లో భాగంగా నరహరి ఇళ్లలో లభ్యమైన భారీ నగదు, బంగారు ఆభరణాలు, విలువైన ఆస్తులకు సంబంధించిన డాక్యుమెంట్స్, రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ నేతృత్వంలోని ఏసీబీ ప్రత్యేక బృందాలు ఈ తనిఖీల్లో పాల్గొన్నాయి. ప్రభుత్వ ఉన్నతాధికారి నివాసంలో ఒకేసారి ఇన్ని చోట్ల ఏసీబీ దాడులు జరగడం రెవెన్యూ, భూ సర్వే విభాగాల్లో కలకలం రేపుతోంది. సోదాలు ఇంకా కొనసాగుతున్నాయని, పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.తెలంగాణ రెవెన్యూ శాఖలో రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కలెక్టర్ కే. వంశీ మోహన్ ఇళ్లపై ఏసీబీ అధికారులు భారీ దాడులు నిర్వహించారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో భాగంగా హైదరాబాద్ సహా 8 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు జరిగాయి. గతంలో శేరిలింగంపల్లి ఆర్డీవోగా పనిచేసిన సమయంలో వంశీ మోహన్ అధికార దుర్వినియోగానికి పాల్పడి వందల కోట్ల అక్రమ ఆస్తులు కూడబెట్టినట్లు ఏసీబీ గుర్తించింది. పిగ్లీపురంలో 8 ఎకరాల ప్రభుత్వ భూమిని కాజేసి తన మామ పేరిట రిజిస్ట్రేషన్ చేయించడం, మ్యుటేషన్ల కోసం రియల్టర్ల నుండి తన బంధువుల పేర్లపై 10 ప్లాట్లను గిఫ్ట్ డీడ్ల రూపంలో ముడుపులుగా తీసుకోవడం వంటి కీలక అక్రమాలను అధికారులు గుర్తించి, ఆస్తుల పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

## వరంగల్ కు పవన్

**వరంగల్:** పవన్ కళ్యాణ్ తెలంగాణ గడ్డపై అడుగుపెట్టబోతున్నారు. ఈ పర్యటనకు ఒక ప్రత్యేకమైన, భావోద్వేగ కారణం ఉంది. బుధవారం రోజు వరంగల్ హనుమకొండలో మృత్యువుతో పోరాడుతున్న తన వీరాభిమాని నిరంజన్ చివరి కోరిక మేరకు పవన్ కళ్యాణ్ అతని ఇంటికి వెళ్లను పవన్ కల్యామ్‌ను ? చూడాలనే తన చివరి కోరిక మేరకు అతని ఇంటికి వెళ్లనున్నారు. అనంతరం భద్రకాళి అమ్మవారిని దర్శించుకోనున్నారు.హనుమకొండకు చెందిన నిరంజన్‌కు పదహారేళ్లు. చిన్నప్పుడు మామూలుగానే ఉండేవాడు. అయితే కానీ, 8 ఏళ్ల క్రితం అతడి జీవితం ఒక్కసారిగా మారిపోయింది. జన్యుపరమైన డీఎండీ వ్యాధి బారిన పడి పూర్తిగా మంచానికే పరిమితమయ్యాడు. ఎదుగుదల పూర్తిగా లోపించింది. కాస్త గట్టిగా పట్టుకుంటే భరించలేని నొప్పి . ఇటీవల టీవీలో సీఎం రేవంత్ ఫుట్‌బాల్ మ్యాచ్ చూసిన నిరంజన్.. ఆయన్ను, ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ను కలవాలనుందని తెలిపాడు. నిరంజన్ కోరికను జనసేన నేతలు, పవన్ అభిమానులు ఆయనకు వివరించారు. ఈ విజ్ఞప్తిని మన్నించిన పవన్ కల్యాణ్ రేపు హనుమకొండ వచ్చి నిరంజన్‌ను పరామర్శించనున్నారు. జనసేనాని టూర్ నేపథ్యంలో ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. అటు పోలీస్ శాఖ కూడా అప్రమత్తమైంది. పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోనుంది. గత కొన్ని రోజులుగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి, పవన్ కళ్యాణ్‌కు మధ్య తీవ్రమైన వాగ్వాదం నడుస్తోంది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా జనసేన నిర్వహించ తలపెట్టిన తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ కు పోలీసులు, హైకోర్టు అనుమతి నిరాకరించడం వివాదానికి కేంద్ర బిందువైంది. దీనిపై జూబ్లీహిల్స్ నివాసంలో ప్రెస్ మీట్ పెట్టిన పవన్.. తెలంగాణ ఎవరి సొంత జాగీరు కాదు.. నన్ను హైదరాబాద్ రాకుండా ఆపేదెవరు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆ తర్వాత ఢిల్లీ వేదికగా జరిగిన పార్టీ 'సేన ప్రస్థానం' సమావేశంలోనూ.. తెలంగాణ అమరవీరులను గుర్తించడానికి ఈ పాలకులకు 12 ఏళ్లు సరిపోలేదా అంటూ కాంగ్రెస్ నాయకత్వంపై విరుచుకుపడ్డారు. పవన్ కళ్యాణ్ కేవలం అభిమాని నిరంజన్‌ను కలిసి వెళ్ళిపోయినా.. ప్రస్తుతమున్న పొలిటికల్ టెన్షన్స్ దృష్ట్యా దానికి రాజకీయ ప్రాధాన్యత లభించడం ఖాయం. ఢిల్లీ వేదికగా పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ నేతలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. రాష్ట్ర విభజన సరిగ్గా జరగలేదని పవన్ మాట్లాడటాన్ని, తెలంగాణ సెంటిమెంట్‌ను తక్కువ చేసి చూపడంగా కాంగ్రెస్ నేతలు ప్రచారం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ తెలంగాణలో తిరగడాన్ని తాము అడ్డుకుంటామని ఇప్పటికే కొంతమంది ద్వితీయ శ్రేణి కాంగ్రెస్ నాయకులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి పవన్ పర్యటించే నియోజకవర్గం లేదా రూట్ మ్యాప్‌లో కాంగ్రెస్ కార్యకర్తలు నిరసనలు తెలిపే లేదా అడ్డుకునే ప్రయత్నాలుఉన్నాయని భావిస్తున్నారు.ఈ పర్యటన కేవలం ఒక అభిమానిని కలవడం కోసమే కాబట్టి ఎలాంటి రాజకీయ ప్రసంగాలు ఉండకపోవచ్చని జనసేన వర్గాలు చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. ఏపీ డిప్యూటీ సీఎం హోదాలో పవన్ వస్తుండటంతో తెలంగాణ ప్రభుత్వం ప్రోటోకాల్ ప్రకారం భద్రత కల్పించాల్సి ఉంటుంది.

## ఈనెల 21న నీట్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి:

**కలెక్టర్ చిత్రా మిశ్రా**

**కరీంనగర్ :** కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 21న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్టీఏ ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహించే నీట్ పరీక్షను భద్రత నడుమ పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో విద్య, వైద్య, ఆర్టీసీ, పోలీస్, ఎన్పీడీసీఎల్ శాఖల అధికారులతో నీట్ పరీక్ష నిర్వహణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలోని ఏడు పరీక్ష కేంద్రాల్లో 3,001 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. పరీక్ష మధ్యాహ్నం రెండు గంటల నుంచి 5:15 గంటల వరకు ఉంటుందని..ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని పేర్కొన్నారు. గతంలో కంటే ఈసారి పరీక్షకు 15 నిమిషాలు ఎక్కువ సమయం ఉంటుందన్నారు. అభ్యర్థులు పాస్ ఫోటో, గుర్తింపు కార్డు, అడ్మిట్ కార్డు వెంట తెచ్చుకోవాలన్నారు. ఆభరణాలు, షూలు ధరించి రావద్దని,నిబంధనలు విధిగా పాటించాలని అభ్యర్థులకు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల నిర్వహణ, అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులను, పరీక్ష కేంద్రం వద్ద మందులతో శిబిరం ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.పరీక్షకు రెండు రోజుల ముందే అధికారులు పరీక్షా కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లు పరిశీలించాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు బృందంగా ఏర్పడి పరీక్ష నిర్వహణను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, పరీక్ష నోడల్ ఆఫీసర్, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ పంకజ్ సింగ్, డీఈఓ ప్రశాంత్, అశోక్ రెడ్డి, ఏసీపీ సతీష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అమరనాథ రెడ్డి తీవ్ర స్థాయిలో అసంతృప్తి

**తిరుపతి :** తెలుగుదేశం పార్టీలో సీనియర్ నేత ఎన్. అమరనాథ రెడ్డి ఎక్కడున్నారు. ఆయన టీడీపీలోనే ఉన్నారా? అసలు ఏం జరుగుతుంది? పార్టీలో ఒక్కసారిగా సైలెంట్ అయిన అమరనాథ రెడ్డి తీవ్ర స్థాయిలో అసంతృప్తికి లోనవుతున్నారా? అన్న అనుమానం కలుగుతుంది. దాదాపు రెండేళ్ల నుంచి అమరనాథ రెడ్డి పార్టీ లో యాక్టివ్ గా లేరు. గతంలో రాజకీయంగా కీలకంగా వ్యవహరించే అమరనాథ రెడ్డి ఈ టర్మ్ లో మాత్రం మౌనం పాటించడం వెనక కేవలం అసంతృప్తి కారణమని పార్టీ నేతలే చెబుతున్నారు. తనకు 2024 ఎన్నికల తర్వాత ప్రాధాన్యత దక్కడం లేదన్న అభిప్రాయంలో అమరనాథ రెడ్డి ఉన్నారు. అందుకే అమరావతికి కూడా దూరంగా ఉంటూ తన పని తాను చేసుకుంటున్నారు.చిత్తూరు జిల్లాలోని పలమనేరు నియోజకవర్గం నుంచి అమరనాథ రెడ్డి టీడీపీ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఒక రకంగా చెప్పాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత జిల్లా చిత్తూరులో ఉన్న ఈ నేత అందరినీ కలుపుకుని పార్టీని బలోపేతం చేయాల్సిన సమయం. అయితే తనకు తొలి విడత మంత్రి పదవి దక్కుతుందని భావించినప్పటికీ ఆయనకు రాలేదు. చిత్తూరు జిల్లా నుంచి కేవలం ముఖ్యమంత్రి గా చంద్రబాబు మాత్రమే ఉన్నారు.



# నిశ్చితార్థం తర్వాత షాకింగ్ ట్విస్ట్.. ప్రియుడితో బ్రేకప్ అయ్యిందా?

టాలీవుడ్, కోలీవుడ్ సినీ వర్గాల్లో ప్రస్తుతం నటి సునయన వ్యక్తిగత జీవితం హాట్ టాపిక్‌గా మారింది. గత కొంతకాలంగా ప్రేమలో ఉన్నట్లు వార్తల్లో నిలిచిన ఈ హీరోయిన్, ఇప్పుడు తన ప్రియుడితో విడిపోయిందనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన రాకపోయినా, ఆమె సోషల్ మీడియా ఖాతాల్లో జరిగిన మార్పులు ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూర్చుతున్నాయి. ఇటీవల విడుదలైన కుబేర చిత్రంలో కీలక పాత్ర పోషించి మరోసారి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన సునయన, గత ఏడాది నుంచి దుబాయ్‌కు చెందిన ఓ వ్యాపారవేత్తతో ప్రేమలో ఉన్నట్లు ప్రచారం జరిగింది. సినీ వర్గాల్లో కూడా వీరి సంబంధంపై చర్చలు జరిగాయి. అంతేకాకుండా కొద్ది నెలల క్రితం ఆమె సోషల్ మీడియాలో పరోక్షంగా తన నిశ్చితార్థాన్ని ప్రకటించినట్లు భావించారు. అప్పుడు సునయన తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఒక వ్యక్తి చేయి పట్టుకున్న ఫోటోను షేర్ చేస్తూ, త్వరలోనే తన జీవిత భాగస్వామిని పరిచయం చేస్తానంటూ సంకేతాలు ఇచ్చింది. ఆ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు, సినీ ప్రముఖులు ఆమెకు శు భాకాంక్షలు తెలిపారు. త్వరలో పెళ్లి వార్త కూడా వినిపిస్తుందని చాలామంది భావించారు. అయితే తాజాగా పరిస్థితి పూర్తిగా మారిపోయినట్లు కనిపిస్తోంది. సునయన తన సోషల్ మీడియా ఖాతాల నుంచి నిశ్చితార్థానికి సంబంధించిన ఫోటోలు, ప్రియుడితో ఉన్న పోస్టులు, సంబంధాన్ని సూచించే పలు చిత్రాలను తొలగించినట్లు నెటిజన్లు గుర్తించారు. దీంతో వీరిద్దరి మధ్య విభేదాలు తలెత్తాయా? లేక నిజంగానే బ్రేకప్ జరిగిందా? అనే ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. సోషల్ మీడియాలో సెలబ్రిటీలు తమ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పోస్టులను తొలగించడం తరచుగా చర్చనీయాంశంగా మారుతుంది. ఈ నేపథ్యంలో సునయన కూడా తన సంబంధానికి సంబంధించిన ఫోటోలను డిలీట్ చేయడంతో, పెళ్లికి ముందే ఈ ప్రేమకథకు ముగింపు పడిందని కొందరు నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. మరికొందరు మాత్రం అధికారిక ప్రకటన వచ్చే వరకు ఎలాంటి నిర్ణయానికి రావడం సరైంది కాదని అభిప్రాయపడుతున్నారు. ఇప్పటివరకు ఈ ప్రచారంపై సునయన స్పందించలేదు. ఆమె మౌనం పాటించడంతోనే ఈ వార్తలు మరింత వేగంగా వ్యాపిస్తున్నాయి. అభిమానులు కూడా అసలు విషయంపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. కన్నడ చిత్రంతో సినీ ప్రయాణాన్ని ప్రారంభించిన ఆమె, తెలుగులో పలు చిత్రాల ద్వారా ప్రేక్షకులకు దగ్గరయ్యారు. 'కుమార్ వర్సెస్ కుమారి' సినిమాతో హీరోయిన్‌గా పరిచయమైన సునయన, ఆ తర్వాత '10th జశ్రీఖంం', 'మిస్సింగ్', 'వేటాడు వెంటాడు', 'ఎంతవరకు ఈ ప్రేమ' , రాజ రాజ చోర, లత్తి వంటి చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.



## తెరపైకి మరో స్టార్ కిడ్.. రాజ్‌కుమార్ హిరాణీ కొడుకు 'ప్రీతమ్ అండ్ పెడ్రో' ట్రైలర్ రిలీజ్!

ఇటీవలే 'జాలీ ఎల్ఎల్‌బీ 3'తో ప్రేక్షకులను అలరించిన బాలీవుడ్ ప్రముఖ నటుడు అర్షద్ వార్సి, ఇప్పుడు సరికొత్త సైబర్ క్రైమ్ థ్రిల్లర్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ప్రీతమ్ అండ్ పెడ్రో' వెబ్ సిరీస్ అధికారిక ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ ట్రైలర్‌లో డిజిటల్ ప్రపంచంలో జరిగే సైబర్ క్రైమ్, కిడ్నాప్ కేసు చుట్టూ తిరుగుతూ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. ఒక పోలీస్ ఆఫీసర్, ఒక హ్యాకర్ మధ్య కుదిరిన వింతైన భాగస్వామ్యం, వారిద్దరూ కలిసి చేసే ప్రమాదకరమైన సైబర్ ఛేజింగ్, దీనికి తోడు కామెడీ, సస్పెన్స్, మిస్టరీ కలబోతగా ఈ సిరీస్ రూపొందింది. ఈ సిరీస్‌లో అర్షద్ వార్సి ఒక క్రైమ్ బ్రాంచ్ పోలీస్ ఆఫీసర్ 'పెడ్రో' పాత్రను పోషించారు. పనిష్మెంట్ ట్రాన్స్‌ఫర్‌పై సైబర్ సెల్‌కు వచ్చిన ఆయన, అక్కడ ఒక మినిస్టర్ కొడుకును రక్షించే క్రమంలో 'ప్రీతమ్' అనే యంగ్ హ్యాకర్‌తో కలిసి పనిచేయాల్సి వస్తుంది. ఈ ప్రీతమ్ పాత్రలో ప్రముఖ స్టార్ దర్శకుడు రాజ్‌కుమార్ హిరాణీ కుమారుడు 'వీర్ హిరాణీ' నటుడిగా బాలీవుడ్‌కు పరిచయమవుతున్నారు. గతంలో 'మున్నాభాయ్ వీదీదీూ' క్లైమాక్స్‌లో సర్ప్యూట్ కొడుకుగా కాసేపు మెరిసిన వీర్, ఇప్పుడు పూర్తిస్థాయి హీరోగా ఎంట్రీ ఇస్తుండటం విశేషం. కాగా, ఈ ఇద్దరినీ ముప్పతిప్పలు పెట్టే ప్రమాదకరమైన సైబర్ క్రిమినల్ పాత్రలో నటుడు విక్రాంత్ మాస్సే కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. దర్శకుడు అవినాష్ అరుణ్ తెరకెక్కించిన ఈ సిరీస్‌ను రాజ్‌కుమార్ హిరాణీ క్రియేటర్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తూ ఓటీటీ ప్రపంచంలోకి అడుగుపెడుతున్నారు.



# 'భ్రమయుగం' దర్శకుడితో పృథ్వీరాజ్ కొత్త చిత్రం.. నిర్మాతగా కరణ్ జోహార్!

ప్రముఖ బాలీవుడ్ నిర్మాత, దర్శకుడు కరణ్ జోహార్ మలయాళ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు. ఆయనకు చెందిన ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ 'ధర్మ ప్రొడక్షన్స్' నిర్మిస్తున్న మొదటి మలయాళ చిత్రాన్ని మంగళవారం అధికారికంగా ప్రకటించారు. రాహుల్ సదాశివన్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ చిత్రానికి 'ఒడియన్: ది ఏజ్ ఆఫ్ ఇల్యూజన్' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ సినిమాలో మాలీవుడ్ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్, సీనియర్ నటి మంజు వారియర్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. కేరళ జానపద కథల్లోని ఒక రూపాన్ని మార్చే శక్తులున్న వ్యక్తి, ఒక శక్తివంతమైన మాతృస్వామ్య కుటుంబంపై పగ తీర్చుకునే నేపథ్యంలో, నిజానికి భ్రమకు మధ్య జరిగే పోరాటంగా ఈ చిత్రం రూపొందనుంది. ధర్మ ప్రొడక్షన్స్ మరియు పృథ్వీరాజ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాను మలయాళంతో పాటు హిందీ, తెలుగు, కన్నడ, తమిళ భాషల్లో పాన్-ఇండియా లెవెల్లో భారీగా విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. అయితే ఈ ప్రాజెక్ట్‌ను ప్రకటిస్తూ సోషల్ మీడియాలో పోస్టర్‌ను పంచుకున్న కరణ్ జోహార్, మలయాళ సినిమా రంగంలోకి అడుగుపెట్టడం గర్వంగా ఉందన్నారు. పృథ్వీరాజ్‌తో కలిసి మరిన్ని ప్రాజెక్ట్స్ చేయబోతున్నామని, దర్శకుడు రాహుల్ సదాశివన్ జానపద కథలను వెన్నులో వణుకు పుట్టించేలా తెరకెక్కించడంలో దిట్ట అని కొనియాడారు. 'భూతకాలం', 'భ్రమయుగం', 'డైస్ ఇరై' వంటి మైండ్ బెండింగ్ హారర్ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న రాహుల్ సదాశివన్‌కు ఇది కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన చిత్రమని చెప్పవచ్చు.

# 'కల్కి 2' లో ఆలియా భట్.. సైలెంట్‌గా షూటింగ్ కూడా పూర్తి చేసిన బాలీవుడ్ బ్యూటీ?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, డైరెక్టర్ నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో వచ్చిన సైన్స్ ఫిక్షన్ వండర్ 'కల్కి 2898 ఏడి' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టించిందో అందరికీ తెలిసిందే. పురాణాల నేపథ్యంతో తెరకెక్కిన ఈ విజువల్ వండర్‌కు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ వంటి దిగ్గజాల నటన ఈ సినిమాను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లింది. ప్రస్తుతం ఈ భారీ బ్లాక్‌బస్టర్ సీక్వెల్ 'కల్కి-2' కూడా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఈ క్రమంలోనే 'కల్కి' ఫ్రాంచైజీ నుంచి ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఈ సీక్వెల్‌లో బాలీవుడ్ స్టార్ బ్యూటీ ఆలియా భట్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు సినీ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. గతంలో మొదటి భాగంలో నటించిన దీపికా పదుకొనె కొన్ని కారణాల వల్ల ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకున్న సంగతి తెలిసిందే. అయితే, ఆలియా భట్ దీపికా పోషించిన 'సుమతి' పాత్రను చేయడం లేదని తెలుస్తుంది. ఈ సినిమాలో వచ్చే ఒక పవర్‌ఫుల్ స్పెషల్ రోల్‌లో ఆమె కనిపించనున్నట్లు సమాచారం. మరింత షాకింగ్ విషయమేమిటంటే.. ఆలియా భట్ ఇప్పటికే తన పాత్రకు సంబంధించిన కొంతమేర షూటింగ్‌ను కూడా సైలెంట్‌గా పూర్తి చేసిందని టాక్. 'ఆర్ఆర్ఆర్' చిత్రంతో ఇప్పటికే తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైన ఆలియా.. ఇప్పుడు ఈ క్రేజీ సైన్స్ ఫిక్షన్ సీక్వెల్‌లో భాగం కావడం సినిమాపై అంచనాలను మరింత పెంచేస్తోంది. ఈ అలియా ఎంట్రీపై త్వరలోనే వైజయంతీ మూవీస్ టీమ్ నుండి అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967